క్లుప్తంగా

ఘనంగా వేమన జయంతి



బహుమతులు అందజేస్తున్న జయప్రకాశ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్

భువనగిరిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల–2లో గురువారం తెలంగాణ కవుల సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాచరాజు జయప్రకాశ్‌రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, జానీ, మొయినోద్దీన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్: అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దంతూరి రమణమ్మను గురువారం రాజీవ్‌స్మారక ట్రస్ట్ ప్రధానకార్యదర్శి ఎం.ఏ.ఖయ్యూం పరామర్శించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 15వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, భీమ య్య, నల్ల నర్సింహ, కృష్ణ, ప్రభాకర్, చంద్రయ్య, వెంకటేశ్, శ్రీను, చక్రవర్తి, కిరణ్, విజయ్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల నియామకాలను రద్దుచేయాలి

భువనగిరిటౌన్: మున్సిపాలిటీలో నిబంధనలు విరుద్ధంగా నియమించిన 28 మంది పారిశుద్ధ్య కార్మికుల నియమకాలు రద్దుచేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గురువారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. రాయిగిరి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురిని ఏకపక్షంగా నియమించుకున్నారని వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, నాయకులు దర్గాయి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

23నుంచి యోగా శిబిరం

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుంచి యోగా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు రవి ఉప్పల, చింత బాలయ్య గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిబిరంలో ప్రాణయామం, శ్వాస ప్రక్రియ, సుదర్శన క్రియపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వారివెంట విజయ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష ఫీజులు తగ్గించాలి

భువనగిరిటౌన్: పెంచిన డిగ్రీ పరీక్ష ఫీజులను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్, కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేద విద్యార్థులు చదువుకునే విధంగా యూనివర్సిటీల ఫీజుల నిర్ణయం ఉండాలన్నారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి తీసుకురావడం సరికాదన్నారు. వెంటనే పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనివర్సిటీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చింతల శివ, నిలిగొండ వినయ్, కార్తీక్, వంశీ, రాకేష్ ఉన్నారు.

పలువురికి పరామర్శ

రామన్నపేట: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మోటె బుచ్చయ్య కుటుంబ సభ్యులను గురువారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న లెంకల ప్రవీణ్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట గోదాసు పృథ్వీరాజ్, ఎండీ రెహాన్, అక్రం, సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్, కూనూరు క్రిష్ణ, కొమ్ము శేఖర్, కోట సుధాకర్, మోటె రమేష్, కేశవదాసు వెంకటేష్, పాండురంగాచారి నందు, ఉపేందర్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చౌటుప్పల్: ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను గురువారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవీందర్, మండల అధ్యక్షుడు సాయిలు, చింతల గణేష్, రామచంద్రారెడ్డి, కృష్ణ, రవి, పరమేష్, చలమందారెడ్డి, బాల నర్సింహ, స్వామి, మధు, సత్తి, శివ, ఋషి, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

పార్కింగ్ లేక పరేషాన్

- రోడ్డు వెడల్పయినా మారని తీరు
- రోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న వాహనాలు
- ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు



మెయిన్ రోడ్డుపైన పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన పార్కింగ్ సమస్య మాత్రం తీరలేదు. మున్సిపల్ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి గాంధీ విగ్రహం వరకు రూ. 7.90 కోట్ల టీయూఎఫ్ఐడీసీ, మున్సిపల్ నిధులతో ఇటీవల నాలుగు లేన్ల రోడ్డును నిర్మించారు. అయితే రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపుల యజమానులు దుకాణాల ఎదుట పార్కింగ్ స్థలాన్ని వదలకుండా షాపులను నిర్మించుకున్నారు. మరికొందరైతే రోడ్డును ఆనుకునే మెట్లు నిర్మించారు. దీంతో ఆయా షాపులకు వచ్చే వినియోగదారులు రోడ్డు పైనే వాహనాలను నిలుపుతుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

స్థలం కేటాయించక..

పర్యాటక కేంద్రమైన పోచంపల్లికి ఇక్కత్ చీరెల కొనుగోలు చేయడానికి వ్యాపారులు, పర్యాటకులు, చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజల వివిధ అవసరాల నిమిత్తం పట్టణ కేంద్రానికి వచ్చిపోతుండడంతో రోడ్లన్నీ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటాయి. రద్దీకి అనుగుణంగా మున్సిపల్ కేంద్రంలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు ఎక్కడ పెట్టాలో తెలియక వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ముఖ్యంగా బ్యాంకులు, వైన్స్‌లు, టీ షాపులు, నేతాజీ చౌరస్తా, చౌటుప్పల్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వద్ద అస్తవ్యస్తంగా పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. నిత్య రద్దీగా ఉండే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యను అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారు. ట్రాఫిక్ నియంత్రించడం, రోడ్లపై నిలుపుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం



పోచంపల్లిలో వాహనాల పార్కింగ్ కోసం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుబాటులో స్థలం లేదు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌లో కొత్తగూడెం నుంచి ముక్తాపూర్ వరకు 100ఫీట్ల రోడ్డు ఉంది. ఈ రోడ్డును మరింత విస్తరిస్తే ట్రాఫిక్, ఇటు పార్కింగ్ సమస్య తీరుతుందని భావిస్తున్నాం. అప్పటి వరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం.

–చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, మున్సిపల్‌చైర్‌పర్సన్

వాహనదారులు సహకరించాలి



మెయిన్ రోడ్డుపై ఉన్న దుకాణదారులు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలి. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ రోడ్డుపైన పార్కింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది కల్గించే వాహనదారులకు జరిమానా విధిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలి.

–సైదిరెడ్డి, ఎస్ఐ, భూదాన్‌పోచంపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్: సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బీబీనగర్, కొండమడుగు గ్రామాల్లో నిర్మించనున్న సీసీరోడ్లు, అండర్ డ్రెయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం బీబీనగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మిశ్రీనివాస్, లతరాజేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో చేపడుతున్న అవుట్ డోర్ స్టేడియం నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియం నిర్మాణం కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తామన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్‌కిష్టయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ రాజేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పైపు లైన్ పనులు ప్రారంభం

ఆలేరురూరల్: మండలంలోని తూర్పుగుడెం గ్రామంలో జెడ్పీ నిధుల నుంచి చేపట్టిన పైప్‌లైన్ పనులను గురువారం జెడ్పీటీసీ కుడుదుల నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైపు లైను పనులను త్వరితగతి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల శ్రీశైలం, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు రజిత, అంజయ్య పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మండలానికి చెందిన 48 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల మంజూరు కోసం రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి, పైరవీకారులకు పైసలు ఇవ్వొద్దన్నారు అనంతరం ఇందిరానగర్ కాలనీకి చెందిన గాంధీనగర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకష్టారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు బి.వెంకటయ్య, బుషిపాక లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీఓ చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, మదర్ డెయిరీ డైరెక్టర్ లక్ష్మీనర్సింహా రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, డాక్టర్ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి



అడ్డగూడూరు: మాట్లాడుతున్న గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్

అడ్డగూడూరు: గెలుపోటములను సమానంగా తీసుకోవాలని గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామేల్, అరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్‌రాజు అన్నారు. మండల కేంద్రంలో ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడెపు పాండు, పూలపల్లి సోమిరెడ్డి, కడియం సోమన్న, ఎస్వీఆర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ కిట్ల పంపిణీ

వలిగొండ: మండలంలోని నెమలికాల్వ గ్రామ యువకులకు గురువారం వంగాల బాలనర్సయ్య గౌడ్ జ్ఞాపకార్థం సర్పంచ్ వంగాల భిక్షపతి గౌడ్ గురువారం క్రికెట్, వాలీబాల్, షెటిల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగు మల్లేష్ బందెల యాదయ్య, గాదె రమేష్, బందేల జగన్, శ్రీమాన్, గోపయ్యమొగ్రి బాలాజీ, వంగాల భాస్కర్ గోలను కొండ అశోక్ గాదె సాయి, కొమ్ము శివ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

రాజాపేట: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు గురువారం గవ్వల రాములు తండి గవ్వల మల్లయ్య జ్ఞాపకర్థ 20 జతలు, హైదరాబాద్‌కు చెందిన స్వర్ణలత 12 జతల క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

గుండాల: మండల కేంద్రానికి చెందిన అన్నెపర్తి లింగయ్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా తరపున మంజూరైన రూ. 2లక్షలు చెక్కును గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతిశోభన్‌బాబు, సర్పంచ్ చిందం వరలక్ష్మిప్రకాష్, ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు గిరికత్తుల శ్రీనివాస్, కోలుకొండ రాములు, కిష్టయ్య, రవి, కొమురయ్య, బాలకొమురయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

మండలంలోని వంగాల గ్రామంలో గొంగిడి యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, గ్రామ సర్పంచ్ మాల అబ్బులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఖలీల్‌తో పాటు యాట రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన వంగేటి జంగారెడ్డి, అంతమ్మ గూడెం గ్రామానికి చెందిన గుమ్మి సుధాకర్‌రెడ్డిలు గురువారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి రేవంత్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

ఇసుక రవాణాను అడ్డుకోవాలి

మోత్కూరు: మోత్కూరు బిక్కేరు ప్రాంతం నుంచి ఇసుక రవాణాను అడ్డుకోవాలని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పర్రెపాటి యుగేంధర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. బస్వాపురం ప్రాజెక్టు పేరుతో మండలంలోని సదర్శాపురం, కొండగడప, గుండాల మండల పరిధిలోని పెద్దపడిశాల, వంగాల గ్రామాల శివారులో బిక్కేరు వాగు ఇసుక కోసం అనుమతులు తీసుకోవడానికి స్థానిక నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం మైనింగ్ అధికారులు అనుమతులు ఇచ్చేందుకు వాగును పరిశీలించడానికి వస్తున్నారని తెలిపారు. ఇసుక లాంటి సహజ వనరుల దోపిడిని అడ్డుకోకుంటే ఇక్కడ జీవన మనుగడ సాగడం అసాధ్యమన్నారు. ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటుతాయన్నారు. ఈ ప్రాంత రైతులు, మేధావులు ఇసుక తరలించడానికి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవాలన్నారు.

నంగునూరి రమణకు నివాళి

భువనగిరి: పట్టణంలోని వైఎల్ఎన్ఎస్ బ్యాంకు సీనియర్ మేనేజర్ నంగునూరి రమణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం రమణ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బ్యాంకు చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, డైరెక్టర్లు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి: మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరాభాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పోచంపల్లి పట్టణంలో అంబేద్కర్ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని స్థలం లేక ఇప్పటి వరకు భవన నిర్మాణం రూపుదాల్చలేదని అన్నారు. వచ్చిన నిధులు కూడా వెనక్కి వెళ్లే అవకాశం ఉన్నందున అధికారులు చొరవ చూపి భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, నాయకులు వడ్డేపల్లి యాదగిరి, పోతగల్ల దానయ్య, కరగల్ల కుమార్, కుక్క కుమార్, శ్రీను, పెద్దల సుధాకర్, ముటపురం రవి, తంగడపల్లి భిక్షపతి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులు ప్రారంభించాలి

వలిగొండ: ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండలంలోని టేకులసోమారం గ్రామంలో వ్యవసాయ కూలీలకు సభ్యతం అందజేసి ఆయన మాట్లాడారు. వ్యవసాయ సీజన్ ముగియడంతో కూలీలకు పనులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దండెం నర్సిరెడ్డి, చేగురి నగేష్, చేగురి పాండు, మాధవి, లక్ష్మమ్మ, ముత్యాలు, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా 'కంటి వెలుగు'



సంస్థాన్‌నారాయణపురం: కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



మోత్కూరు: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్



ఆత్మకూరు(ఎం): కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్



భూదాన్‌పోచంపల్లి: కంటి వెలుగును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



భువనగిరి: కంటి పరీక్షలు చేయించుకుంటున్న డీసీపీ నారాయణ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా 'కంటివెలుగు' పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, పీఏసీఎస్ చైర్మన్లు జక్కడి జంగారెడ్డి, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, మాన్య నాయక్, ఎంపీడీఓ రాములు, మండల వైద్యాధికారి జ్యోత్స్న, ఎంపీఓ నర్సింహ రావు పాల్గొన్నారు.

హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

మోత్కూరు: రాష్ట్రంలో ప్రతి వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గొడ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మున్సిపల్, మండల పరిషత్ వైస్ చైర్మన్లు బి.వెంకటయ్య, లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీఓ ఎల్.చంద్రమౌళి, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, రచ్చ లక్ష్మినర్సింహా రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్ రెడ్డి, డాక్టర్ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

రాగిబావి గ్రామంలో..

మండలంలోని రాగిబావి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.యాదయ్య, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, సర్పంచ్ రాంపాక నాగయ్య, అశోక్‌రెడ్డి, రచ్చ లక్ష్మినర్సింహారెడ్డి, ఎం.హేమంత్‌కుమార్, బి.నిరోష, ఎస్.అమరావతి, ఎంపీఓ రవూఫ్‌అలీ పాల్గొన్నారు.

శారాజీపేటలో..

ఆలేరురూరల్: మండలంలోని శారాజీపేట గ్రామంలోని పీహెచ్‌సీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ కుడదల నగేష్, ఎంపీపీ గందమల్ల అశోక్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ యాదగిరి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీపీ సలీం, సర్పంచ్ పద్మపర్వతాలు, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి నవీన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట: పట్టణంలోని అంగడీబజార్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కమిషనర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు గౌళికార్ అరుణరాజేష్, అనిల్ యాదవ్, వైద్యాధికారి పావని, హరీష్, పెంటయ్య, పద్మ, కృష్ణ, ఎం.డీ యాకూబ్ పాల్గొన్నారు.

మల్లిగూడెంలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ తోటకూరి అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, మండల వైద్యాధికారి వంశీకృష్ణ, ఎంపీఓ చంద్రశేఖర్, సర్పంచ్ గడ్డం యాదయ్య, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: రామన్నపేట, మునిపంపుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోదాసు శిరీష, యాదాసు కవిత, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ రెహాన్, గాదె పారిజాత, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాగిరెడ్డి, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, వైద్యాధికారి అశ్వినికుమార్, డాక్టర్లు ఫర్వేజ్, సుమలత, మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఉపసర్పంచ్ పి.కిషన్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మోటకొండూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పరిమళాదేవి అన్నారు. మండలంలోని చాడలో గురువారం కంటి వె లుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందిర, జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి, ఎట్టమ్మ, ఎంపీడీఓ వీరస్వామి, ఎస్సై మధుసుదన్ పాల్గొన్నారు.

రాజాపేట: రాజాపేట, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ గోపగాని బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, తహసీల్దార్ రవికుమార్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఇంజ లక్ష్మి, ఎంపీఓ దినకర్, మండల వైద్యాధికారి భరత్ కుమార్, సుప్రియ, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల పరిధిలోని కొండంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును శిబిరాన్ని సందర్శించిన ఏసీపీ

బీబీనగర్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఏసీపీ వెంకటరెడ్డి సందర్శించారు. అనంతరం కంటి పరీక్షలను చేయించుకున్నారు. ఆయన వెంట సీఐ వెంకటయ్య, ఎస్ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఎంపీఓ నర్సింహారావు, ప్రేంచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయిపల్లిలో..

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లిలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం ప్రారంభించారు. కాగా కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల ప్రత్యేక అధికారి రాజారామ్, సర్పంచ్ పంజాల సుమతి, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, ఎంపీడీఓ యాదగిరి, వైద్యాధికారి విలియం కేరి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డిగూడెంలో..

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సీఐ ఎర్రమాద మల్లిఖార్జున్ రెడ్డి, ఎస్సై సైదులు, కౌన్సిలర్లు కె.లింగస్వామి, పోలోజు శ్రీధర్‌బాబు, కొయ్యడ సైదులు, వైద్యుడు చింతకింది కాటంరాజు ఉన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం, చింతలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎలువర్తి యాదగిరి, ఆవుల రేణుక ఉన్నారు.

దాసిరెడ్డిగూడెంలో..

వలిగొండ: మండలంలోని దాసిరెడ్డిగూడెం, నెమిలికాల్వ, వేములకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ నూతి రమేష్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద, జిల్లా కంటి వెలుగు ప్రోగ్రామ్ అధికారి సుమన్ కల్యాణ్, జెడ్పీటీ సీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచ్‌లు సరితాసంజీవ రెడ్డి, బొల్ల లలితా శ్రీనివాస్, వంగాల భిక్షపతి, బోడ లక్ష్మీబాలయ్య, ఎంపీటీసీ లు సామ రాం రెడ్డి, నోముల మల్లేష్, ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ గణేష్ నాయక్, వైద్యులు రమేష్, నయీమోద్దీన్, తేజస్విని, శాంతి కుమార్, జ్యోతి, మాధవి, అనూష, స్వామి పాల్గొన్నారు.

ముక్తాపూర్‌లో

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, గుండు మధు, సామల మల్లారెడ్డి, అఖిల బలరాం, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, నుస్రత్‌షరీఫ్, రావుల లావణ్యశ్రీను, మాజీ సర్పంచ్ బాలచంద్రం, దారెడ్డి మల్లారెడ్డి, రామేశ్వర్, వైద్యాధికారులు సుమన్, శ్రీవాణి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని సాయినగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్‌రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచ్ గొని శోభదాసు, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, పాటి సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, ముత్యాల మహిపాల్‌రెడ్డి, డీఎల్ఓ పాపారావు, మండల వైద్యాధికారి యాదగిరి, ఎంపీఓ మాజిద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



బీబీనగర్: కంటి అద్దాలను పరీక్షిస్తున్న ఏసీపీ వెంకటరెడ్డి



రామన్నపేట: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



యాదగిరిగుట్ట రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ తోటకూరి అనురాధ



చౌటుప్పల్: కంటి వెలుగు శిబిరంలో అద్దాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు



యాదగిరిగుట్ట: కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



వలిగొండ: దాసిరెడ్డిగూడెంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు